# నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు

- ఎన్నికల విధుల్లో 19,448 సిబ్బంది
- మొత్తం 3,228 పోలింగ్ కేంద్రాలు
- ఇప్పటి వరకు 37,28,417 మంది ఓటర్లు
- ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం

జిగిరి పార్లమెంట్ పరిధికి ఆర్ఓగా జిల్లా కలెక్టర్ గౌతమ్ బాధ్యతలను నిర్వహించనున్నారు.

మేడ్చల్, ఏప్రిల్14(నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల పర్వానికి గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందిని సిద్ధం చేస్తున్నారు. ఓటరు నమోదు మొదలు అభ్యర్థుల నామినేషన్లు, పోలింగ్, కౌంటింగ్ వరకు ఏర్పాట్లపై ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారించింది. దేశంలో అతిపెద్దదైన మల్కాజిగిరి పార్లమెంట్‌పై దేశ వ్యాప్తంగా వివిధ పార్టీల దృష్టి ఉంటున్న క్రమంలో ఎన్నికల నిర్వహణలో లోటు పాట్లు జరగకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సిబ్బందిని రాండమైజేషన్ ద్వారా ఎంపిక చేస్తున్నారు.

### అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోకి వచ్చే మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, ఎల్బీనగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల వారీగా అస్సిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తయింది. మేడ్చల్ నియోజకవర్గానికి వెంకట్ ఉపేందర్‌రెడ్డి(కీసర-ఆర్డీవో), మల్కాజిగిరి ఎన్. రవికుమార్(జోనల్ కమీషనర్-సికింద్రాబాద్), కుత్బుల్లాపూర్ సైదులు పులి(స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), కూకట్‌పల్లి అభిలాష అభినవ్(జోనల్ కమిషనర్-కూకట్‌పల్లి), ఉప్పల్ అభిషేక్ అగ్గస్త(అడిషనల్ కలెక్టర్-మేడ్చల్), ఎల్బీనగర్(పి. ముకుందర్‌రెడ్డి(జోనల్ కమిషనర్-ఎల్బీనగర్), కంటోన్మెంట్ మధుకర్ నాయక్) సీఈవో-కంటోన్మెంట్ బోర్డు)లను ఎఆర్వోలుగా నియమించారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో 19,448 సిబ్బంది

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఇందులో ఎన్నికల నిర్వహణకు 19,448 మంది సిబ్బందిని వినియోగించనున్నారు. పార్లమెంట్ పరిధిలో 3,228 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మేడ్చల్‌లో 591, మల్కాజిగిరిలో 418, కుత్బుల్లాపూర్‌లో 592, కూకట్‌పల్లిలో 417, ఉప్పల్‌లో 407, ఎల్బీనగర్‌లో 571, కంటోన్మెంట్‌లో 282 పోలింగ్ కేంద్రాలకు అవసర మయ్యే సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నలుగురు సిబ్బందిని నియమించనున్నారు. పోలింగ్ కేంద్రానికి పీఓను నియమించి ఈవీఎంలు, వీవీప్యాట్లు పోలింగ్ కేంద్రాలకు తరలించి ఓటింగ్ పూర్తయిన తర్వాత వాటిని స్ట్రాంగ్ రూంలకు తరలించే వరకు పూర్తి బాధ్యత వహిస్తారు.

## నేటితో ఓటు నమోదుకు గడువు పూర్తి

నేటితో ఓటరు నమోదు గడువు ముగియనుంది. ఫిబ్రవరి 8 తర్వాత ఓటరు జాబితాను విడుదల చేయగా పార్లమెంట్ ఎన్నికల్లో యువత ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించేందుకు మరో మారు ఈ నెల 15 వరకు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. 8న విడుదల చేసిన జాబితాలో 37,28,417 మంది ఓటర్లు ఉన్నారు. ఓటరు నమోదు అనంతరం మారో మారు ప్రకటించే జాబితాలో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

మహేశ్ ఫ్లవర్ షాపును సందర్శిస్తున్న మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 14: యువత అన్ని రంగాల్లో రాణించాలని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ఆనంద్‌బాగ్‌లోని మహేశ్ ఫ్లవర్ షాపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పూలను అందించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం నిర్వాహకుడు మహేశ్ ఈటలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికే.మహేశ్, మడిపడిగె జగదీశ్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల విస్తృత ప్రచారం

ఉప్పల్, ఏప్రిల్ 14 : ఉప్పల్ భగాయత్, నాచారం, ఉప్పల్, భరత్‌నగర్, లక్ష్మారెడ్డికాలనీ, న్యూవిజయపురికాలనీ, ఉప్పల్ కూరగాయల మార్కెట్, తదితర ప్రాంతాల్లో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పట్నం సునితామహేందర్‌రెడ్డి ఆదివారం ప్రచారం చేపట్టారు. ఈమేరకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో పర్యటించి, కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ రజితారెడ్డి, నేతలు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పలువురి చేరిక

జవహర్‌నగర్, ఏప్రిల్ 14: సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి చేరారు. ఈ మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర జంగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ 7వ డివిజన్ అధ్యక్షుడు వెంకన్న, జవహర్‌నగర్ యూత్ ప్రధాన కార్యదర్శి మెట్టు ప్రణీత్‌కుమార్ సీఎం సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పశువులు కబేళాకు తరలిస్తున్న వారిపై కేసు

ఘట్‌కేసర్,ఏప్రిల్14: కబేళాకు తరలుతున్న పశువులను ఘట్‌కేసర్ పోలీసులు అడ్డుకున్నారు.సీఐ సైదులు కథనం ప్రకారం.. జనగామ జిల్లా లింగాలఘనాపూర్ మండలం నవాబ్‌పేట్ గ్రామం నుంచి ఆదివారం ఓ వాహనంలో పశువులు తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఘట్‌కేసర్ పోలీసులు ఘట్‌కేసర్ మున్సిపాలిటీ యంనంపేట్ చౌరస్తావద్ద వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 22 పశువులు ఉన్నట్లు గుర్తించారు. వాహనం డ్రైవర్ మూర్గాన్,క్లినర్ శిలాంబను వివరాలు అడుగగా హైదరాబాద్‌లోని బాహదూర్‌పుర కబేళాకు తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

మేడ్చల్,ఏప్రిల్14: మేడ్చల్ పట్టణ పరిధిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మెదక్ జిల్లా కాళ్లకల్‌లో నివాసం ఉండే రామ్ మురాట్(36) తన కూతురితో కలిసి బైక్‌పై మేడ్చల్‌కు వచ్చాడు. పని ముగించుకొని తిరిగి కాళ్లకల్‌కు వెళ్తుండగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సమీపానికి రాగానే వెనుక నుంచి అతివేగంగా వచ్చిన టిప్పర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో రామ్ మురాట్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన కూతురు మాత్రం స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడింది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

## కరాటేలో మేడ్చల్ విద్యార్థుల ప్రతిభ

మేడ్చల్, ఏప్రిల్ 14 : నగరంలోని కూకట్‌పల్లిలో ఆదివారం జరిగిన దక్షిణ భారత దేశ స్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన యూనివర్సిల్ 369 విద్యార్థులు పాల్గొన్నారు. 15 మంది విద్యార్థులు బంగారు, రజత పతకాలను సాధించారు.

## శిల్పారామంలో నృత్యప్రదర్శనలు

ఉప్పల్, ఏప్రిల్ 14 : ఉప్పల్ శిల్పారామంలో ఆదివారం నృత్యప్రదర్శనలు చేపట్టారు. కళాకారుల ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ మేరకు కూచిపూడి నృత్యా లు అలరించాయి. అంబపలుకు, రంగపూజ, బ్రహ్మంజలి, నమశివాయతే, వేంకటాచల నిలయం, కృష్ణశబ్దం, అదిగో అల్లదిగో, భామాకలాపం, బాలగోపాల తరంగం, భజరే నందగోపాలం, శ్రీకృష్ణపారిజాత అంశాలలో నృత్యాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీధాన్య, రిత్విక, అదితి, సంవిక, నందన, రిషిక, అపేక్ష, కృతిక, హన్విత, సాధ్య, పర్ణిక, నిత్య, రోహక్షి, తేజస్విని, ఉద్విత, హరీష్, రమ్య, సాత్విక పాల్గొన్నారు.

## డివిజన్ బీఆర్ఎస్ నూతన అధ్యక్షుడిగా జగన్‌రెడ్డి


పీర్జాదిగూడ 13వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ప్రతినిధులతో మేయర్ వెంకట్‌రెడ్డి

పీర్జాదిగూడ, ఏప్రిల్ 14: బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన నిర్వహించిన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా స్థానిక పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 13వ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ నూతన అధ్యక్షుడిగా గడీల జగన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి లగ్గాని సోమేశ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డిలను ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో డివిజన్ నాయకులకు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ప్రతినిధులకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు.



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


ఉప్పల్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్


మేడ్చల్ కలెక్టరేట్: నాగారంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులు

# అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

- ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి, ఘన నివాళి
- విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు
- పలు చోట్ల అన్నదానాలు,సేవా కార్యక్రమాలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి దళిత సంఘాలు, అభిమానులు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఉప్పల్, మేడ్చల్, మల్కాజిగిరి నియోజకవర్గాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు, సంఘాల నేతలు, అధికారులు, అనధికారులు అంబేద్కర్ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో జరిగిన కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజశ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించిన మహానీయుల స్ఫూర్తితో ముందుకుసాగాలన్నారు. అంబేద్కర్ జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ చిరస్మరణీయుడన్నారు. రాజ్యాంగ ద్వారా ప్రజలందరికి సమాన హక్కులను కల్పించిన మహనీయుడని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు సామాజిక, ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం కల్పించారన్నారు. ఆయన బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని అన్నారు.

– మేడ్చల్, మల్కాజిగిరి/ ఉప్పల్/, ఏప్రిల్ 14

ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు

మల్లాపూర్: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

మేడ్చల్‌లో నిర్వహించిన అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దీపికారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్: అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న డీఆర్‌వో హరిప్రియ, ఏవో రామ్మోహన్, అధికారులు

శామీర్‌పేటలో అంబేద్కర్ జయంతిలోపాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, దళిత సేన మండల అధ్యక్షుడు మురళి

పీర్జాదిగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు,


బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తాలో మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్క్ర జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి తదితరులు

కాప్రా డివిజన్ పలువర్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ స్వర్ణరాజు


మేడ్చల్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కౌన్సిలర్లు, నాయకులు

రామంతాపూర్‌లో జ్యోతిరావు పూలే సంఘం ఆధ్వర్యంలో..


జవహర్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మేడ్చల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్ తదితరులు

కుషాయిగూడలోని జిల్లా కోర్టుల సముదాయంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న న్యాయాధికారులు, న్యాయవాదులు

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు

అల్వాల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి